క్లుప్తంగా

మంత్రి పొంగులేటి పర్యటన



కల్యాణమండపాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయి తదితరులు

సత్తుపల్లి: సత్తుపల్లిలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మెట్టాంజనేయ స్వామి ఎదురుగా మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణికి చెందిన రాణి సెలబ్రేషన్స్ కల్యాణ మండపాన్ని ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి ప్రారంభించారు. ఆతర్వాత కమల్‌మిత్ర బజాజ్ షోరూంను సందర్శించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు, నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, చల్లగుళ్ల నర్సింహారావు, ఎం.డీ.కమల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతిలో బోధించాలి



మాట్లాడుతున్న ఇలియాస్

మధిర: విద్యార్థులకు అత్యాధునిక పద్ధతిలో బోధించాలని ఎస్‌కె ఇలియాస్ తెలిపారు. శనివారం భరత్ కిడ్స్ అండ్ టెక్నో స్కూల్లో లీడ్స్ ప్రొఫెల్ సిలబస్ టీచింగ్ ఎక్స్‌పర్ట్ బెంగళూరు వారి తరఫున ఉపాధ్యాయులకు అత్యాధునిక పద్ధతుల్లో బోధనపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భరత్ కిడ్స్ అండ్ టెక్నో స్కూల్ డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి, టి ఉమ, బెల్లంకొండ స్రవంతి, వివిధ సబ్జెక్టుల ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలి



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

సత్తుపల్లిటౌన్: ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 20 రోజులు గడుస్తున్నా.. ఇప్పటి వరకు కేంద్రాల్లో గింజకూడా కొనుగోలు చేయలేదని సీపీఎం పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, జిల్లా నాయకులు మోరంపూడి పాండు, రావుల రాజబాబు డిమాండ్ చేశారు. శనివారం సత్తుపల్లిలోని అయ్యగారిపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీపీఎం నాయకులు సందర్శించి మాట్లాడారు. కేంద్రాల్లో ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, రమేష్, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, లక్ష్మి పాల్గొన్నారు.

గంగారంలో బీజేపీ సభ్యత్వ నమోదు

సత్తుపల్లిరూరల్: మండలంలోని బేతుపల్లి, గంగారం గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం ముమ్మరంగా ప్రారంభించారు. ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ శీలం పాపారావు హాజరై సభ్యత్వాన్ని నమోదు చేయించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, సీతారాములు, రహీంతుల్లా, శేషగిరిరావు, వందనపు భాస్కర్‌రావు, శివయాదవ్, నరేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వేంసూరు: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. శనివారం మధ్యాహ్న భోజన కార్మికులు సత్యవతి, కర్రి రాజమ్మల అధ్యక్షతన నిర్వహించిన ఏఐటీయూసీ వేంసూరు మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇరవైఏళ్లకు పైగా పాఠశాలల్లో వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు రంజాన్, ఎండీఎం కార్మిక సంఘం నాయకులు సత్యవతి, రాజమ్మ, సామ్రాజ్యం, వెంకటేశ్వరరావు, బిచ్చాలు, సూరమ్మ, పాల్గొన్నారు.

టాలెంట్ విద్యార్థుల పిక్నిక్ సందడి

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని టాలెంట్ పాఠశాల విద్యార్థులు కార్తీకమాసం సందర్భంగా శనివారం అన్నపురెడ్డిపల్లి శివాలయం వద్ద పిక్నిక్ సందడి చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పిల్లలు ఆటపాటలతో ఆహ్లాదంగా గడిపారు. అందరు కలిసి సహపంక్తిభోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పులి శ్రీనివాసరావు, కరస్పాండెంట్ పులి అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి ఎవరికో..?

- మండలంలో అందిన దరఖాస్తులు 22వేలు
- సర్వేలో తేలింది 2,363మంది
- భారీగా ఆశావహుల ప్రయత్నాలు



ముత్తారంలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లు

ముదిగొండ: తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పేదల పథకం గృహలక్ష్మి. ఇప్పటివరకు ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు నివాసముంటున్న వారు, పెంకుటింట్లో, అద్దెకు ఉంటున్నవారు చాలామంది ఉన్నారు. దీంతో పేదల నుంచి దరఖాస్తులు వెల్లువెత్తాయి. రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు ఇంటింటి సమగ్ర సర్వే చేపట్టింది. సర్వేలో అర్హులను గుర్తించి నివేదికలు అందజేశారు. దీంతో ఓ కొలిక్కి వచ్చిన దరఖాస్తులకు సగానికిపైగా నిబంధనల ప్రకారం తిరస్కరించారు. ఉన్న దరఖాస్తుదారుల్లో గృహలక్ష్మి ఎవరికి వరించేనోనని లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

మండలంలోని వివరాలిలా..

ముదిగొండ మండలంలో 25 గ్రామ పంచాయతీలు ఉండగా.. 85వేల మంది జనాభా ఉన్నారు. మొత్తం 58,485మంది ఓటర్లు ఉన్నారు. మండలంలో అందిన దరఖాస్తులు 22వేలు. సర్వేలో తేలింది 2,363మంది ఉన్నారని అంచనా వేశారు. ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తైన పిమ్మట పథకం అమలుపరిచేందుకు అధికారులు అన్నీ సిద్ధం చేశారు. స్థలాలున్న పేదలు పక్కా ఇళ్ల నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఇప్పటివరకు వేచిఉన్నారు. దరఖాస్తుల స్వీకరణలో అధికారుల తీరుతెన్నులు త్వరలో వెల్లడించనున్నారు.

- త్వరలో గృహలక్ష్మి పథకానికి తొలి విడుత నిధులు మంజూరు కానున్నట్లు ప్రభుత్వం ప్రకటిస్తోంది. నివేదికలు అందిన తరువాత లబ్ధిదారుల జాబితాను విడదల చేయనున్నారు. మొదటి విడుతలో ఈ పథకం ఎవరిని వరిస్తుందోనని ఆశావాహులు ఎదరుచూస్తున్నారు.

శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లు..

మండలంలోని అధికంగా కమలాపురం, అయ్యగారిపల్లి, ముత్తారం, గోకినేపల్లి గ్రామాల్లో 30ఏళ్ల నాటి కాలనీ పెంకుటిళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇరుకు గదుల్లో, అద్దె ఇళ్లల్లో రెండేసి కుటుంబాల వారు నివాసాలు ఉంటున్నారు. ఇటీవల వరదలకు ఇళ్లు మునిగిపోయిన వారి జాబితాలో అర్హులైన వారికి నష్టపరిహారం ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, రెండో విడతలో వారికి వస్తాయని చెప్పడంతో.. ఈసారి కూడా అర్హులకు అందకుండా పోతుందేమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- కమలాపురంలో గుండు చిలకమ్మ ఒక రేకుల గదిలో నివాసముంటుంది. ఇటీవల కురిసిన వర్షాలకు ఆమె గదిలోకి నీళ్లు వచ్చి వంటసామన్లు, బట్టలు అన్నీ కొట్టుకుపోయాయి. దీంతో ఆమె వారంరోజుల పాటు ఆరుబయటే ఉండింది. ఇలా.. ఆమెతో పాటుగా గ్రామంలోని అనేక మంది బాధితులను గుర్తించకపోవడంతో వారు ఇళ్లు వస్తాయో.. రావోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ కూడా ఆమెకు వరద సాయం అందలేదని 'సాక్షి'ముందు తన బాధను తెలిపింది. ఇకనైనా అధికా రులు ఇలాంటి వారిని గుర్తించి, అర్హులైన వారందరికీ గృహలక్ష్మి పథకం వర్తించేలా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

దరఖాస్తు చేసుకున్నా..



మాకు ఇళ్లు లేక కుటుంబం మొత్తం చాలా ఇబ్బంది పడుతున్నాం. ప్రస్తుతం మా చెల్లెలు ఇచ్చిన ఒక గదిలో నివాసముంటున్నాం. ఈ సారి ప్రభుత్వం అందించే డబ్బులతో ఇళ్లు నిర్మించుకోవాలని ఎదురుచూస్తున్న. వరదలకు ఇల్లంతా మునిగిపోయి సామన్లు కొట్టుకుపోయాయి. కానీ నష్టపరిహారం అందలేదు. నిరుపేదలను గుర్తించి ఇళ్లు ఇవ్వాలి.

– గుండు చిలకమ్మ, కమలాపురం

అర్హులనే గుర్తించాలి..



అర్హుల నుంచి అందిన దరఖాస్తులలో సిబ్బందితో పూర్తి సమగ్ర సర్వే చేపట్టాలి. అందులో అర్హులను గుర్తించాలి. తప్పని సరిగా ప్రభుత్వం ప్రకటించే మొదటి జాబితాలో ఎంతమందికి ఇస్తుందో బహిరంగంగా వెల్లడించాలి. అర్హులందరికీ పథకం అమలు చేయాలి. లేని ఎడల పేదల తరపున ఆందోళనలు చేపడతాం.

– బట్టు పురుషోత్తం, ముదిగొండ

ఇసుక రవాణాకు అవకాశం కల్పించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న జెడ్పీ మాజీ చైర్మన్ కమల్‌రాజ్

మధిర: ఎడ్ల బండ్ల ద్వారా ఇసుకను రవాణా చేసుకునేందుకు అవకాశం కల్పించాలని జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాంబాబుకు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమల్‌రాజ్ మాట్లాడుతూ.. ఎడ్ల బండ్ల ద్వారా ఎంతో మంది ఇసుకను రవాణా చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్‌రెడ్డి 2011లో ఎడ్ల బండ్ల ద్వారా ఇసుకను రవాణా చేసే విధానాన్ని అమలుపరిచారని తెలిపారు. స్థానిక అవసరాలకు ఎడ్ల బండ్ల ద్వారా ఇసుకను రవాణా చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు.

పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



చిరుమర్రిలో ఎన్నుకున్న నూతన కమిటీ

ముదిగొండ: మండలపరిధిలోని చిరుమర్రిలో ఓ చర్చిలో ఆత్మీయ ప్రార్థన సహవాసం పాస్టర్ల నూతన మండల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మోషెచారి, ఉపాధ్యక్షుడిగా జీవన్‌కుమార్, కార్యదర్శిగా లూకారాజు, సంయుక్త కార్యదర్శిగా యోహను, కోశాధికారిగా కిరణ్, గౌరవ సలహాదారులుగా బాలస్వామి, అగస్టిన్, గౌరవ అధ్యక్షుడిగా జోజి, ఐజెక్‌పాల్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఫెలోషిప్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గిఫ్ట్ ప్యాకెట్లు అందజేత

వైరారూరల్: మండలంలోని పాలడుగు గ్రామంలోని జీఎస్ఎస్ డే కేర్ సెంటర్‌లో విద్యనభ్యసిస్తున్న సుమారు 100 మంది విద్యార్థిర్థులకు శనివారం గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గిఫ్ట్ ప్యాకెట్లను రాయల కిరణ్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సెంటర్ ఇన్‌చార్జ్ వినోద్ కుమార్, టీచర్లు నవీన్‌కుమార్, మహబూబల్‌బీ, మణి, సిబ్బంది మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

11న ముత్యాలమ్మతల్లికి రుద్రాభిషేకం

తల్లాడ: మండలంలోని నారాయణపురం గ్రామంలో హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఎదురుగా వేంచేసి ఉన్న ముత్యాలమ్మ తల్లికీ ఈ నెల 11న కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా లక్ష గాజులతో అలంకారం, విశేష రుద్రాభిషేకం, సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహిస్తున్నట్లు ముత్యాలమ్మ దేవాలయం కమిటీ నిర్వహకులు వెదురు కృష్ణారెడ్డి తెలిపారు. ఉమ్మడి జిల్లాలో కనీ, వినీ ఎరుగనీ రీతిలో లక్ష గాజులతో ముత్యాలమ్మ తల్లి వారికి విశేష అలంకరణ, పరమేశ్వరునికి ప్రీతిగా 108 మట్టి కలశములతో పంచామృత, నరరస విశేష ద్రవ్యములతో స్వామికి రుద్రాభిషేకం, మరియు సాయంత్రం 6 గంటలకు సాముహిక సత్యనారాయణ స్వామి వ్రతములు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ కంచెల సతీష్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వైభవంగా అభయాంజనేయ స్వామి విగ్రహావిష్కరణ

ముదిగొండ: మండలంలోని కట్టకూరులో శ్రీశ్రీ శీతల పరమేశ్వరీ, ముత్యాలమ్మ, ప్రతిష్టా, శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం వైభవంగా నిర్వహించారు. ఇంగువ రామకృష్ణశర్మ, శిష్యబృందం ఆధ్వర్యంలో ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.

రామాలయంలో కాంగ్రెస్ నాయకుల పూజలు



కొణిజర్ల రామాలయంలో పూజలు చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

కొణిజర్ల: సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జట్ల లక్ష్మయ్య కుమారుడు ఆర్టీసీ రిటైర్డు ఉద్యోగి జట్ల అప్పారావు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా శనివారం కొణిజర్లలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకుని స్థానిక కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో మండలంలో కాంగ్రెస్ పార్టీని తిరుగులేని విధంగా తయారు చేసేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అప్పారావు సూచించారు. తండ్రి ఆశయాలను నెరవేరుస్తానని తెలిపారు. కార్యక్రమంలో చింతల రామలక్ష్మణుడు, సురేష్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, నరసింహారావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి చినజీయర్ స్వామి అభినందన



విద్యార్థికి జ్ఞాపిక అందిస్తున్న చినజీయర్ స్వామి

సత్తుపల్లిటౌన్: ఇంటర్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన సత్తుపల్లి శ్రీనారాయణ జూనియర్ కళాశాల విద్యార్థి శ్రీసఖ వరుణ్‌ను త్రిదండి చినజీయర్ స్వామి అభినందించారు. హైదరాబాద్ ముచ్చింత్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థికి జ్ఞాపిక అందజేసిన స్వామి ఆశీర్వదించారు. కళాశాల చైర్మన్ ఎన్‌సీహెచ్.రామకృష్ణమాచార్య, కరస్పాండెంట్ వనమారెడ్డి మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజాకృష్ణ పాల్గొన్నారు.

దశదిన కర్మకు హాజరైన మాజీ మంత్రి

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన చిట్టా సత్యనారాయణ రెడ్డి తల్లి మంగమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె దశదిన కర్మకు శనివారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హాజరై నివాళుల అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు బందం నాగేశ్వరావు, దొప్ప కృష్ణ, సీతరాములు తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోండి



బుగ్గపాడులో ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ యోగేశ్వరరావు

సత్తుపల్లిరూరల్: ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ యోగేశ్వరరావు కోరారు. శనివారం సత్తుపల్లి మండలంలోని పలు గ్రామాల్లోని ప్రత్యేక ఓటర్ల నమోదు కేంద్రాలను పరిశీలించారు. 2025 జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. అభ్యంతరాలకు ఫారం–7, సవరణల కోసం ఫారం–8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈయన వెంట బీఎల్‌ఓలు ఉన్నారు.

సమగ్ర సర్వే ప్రారంభం

మండలాల్లో ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి సర్వే ఫారాలలోని వివరాలను సేకరించి నమోదు చేశారు. తొలిరోజు ఒక్కొక్క ఎన్యూమరేటర్ కేవలం 8 నుంచి 11 వరకు సర్వే ఫారాలను నింపారు. ఎక్కువ కాలమ్స్ ఉండటంతో ఒక్కో ఫారానికి కనీసం 40 నిమిషాల వరకు సమయం పడుతుందని వారు తెలిపారు.

సత్తుపల్లి నియోజకవర్గంలో..



తల్లాడ: మల్లారంలో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న కల్లూరు ఆర్డీఓ రాజేందర్ గౌడ్

సత్తుపల్లి/తల్లాడ/వేంసూరు: సత్తుపల్లి పట్టణంలో శనివారం ఎన్యూమరేటర్లు నిర్వహించిన కులగణన సమగ్ర సర్వేను సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ మందా రవిబాబు పరిశీలించారు. తల్లాడ మండలంలో తల్లాడ, మల్లారం గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటి సర్వేను కల్లూరు ఆర్డీఓ రాజేంద్రగౌడ్ పరిశీలించారు. అదే విధంగా వేంసూరు మండలంలోని 26పంచాయతీల్లో 102మంది ఎన్యూమరేటర్లు నిర్వహించిన సర్వేను తహసీల్దార్ ఎంఎ రాజు, ఎంపీడీఓ రంజిత్‌కుమార్‌లు పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ వనజ, ఎంపీఓ శ్రీదేవి, ఏపీఓ కోటయ్య, ఆర్ఐ భాస్కర్ పాల్గొన్నారు.

వైరా నియోజకవర్గంలో..



వైరా: సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వేణు

వైరా/కొణిజర్ల/ఏన్కూరు/కారేపల్లి: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో శనివారం నిర్వహించిన కులగణన కుటుంబ సమగ్ర సర్వేను తహసీల్దార్ కేవీ శ్రీనివాస్.. మున్సిపల్ కమిషనర్ చింతల వేణుతో కలిసి పర్యవేక్షించారు. కొణిజర్ల మండలంలో 27 పంచాయతీలకు గాను 144 మంది ఎన్యూమరేటర్లను నియమించగా.. వారు మండలంలో సర్వే నిర్వహించారు. ఏన్కూరు మండలంలో ఉపాధ్యాయులు సర్వే నిర్వహించగా.. తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావు, ఎంపీడీఓ రమేష్ పర్యవేక్షిస్తున్నారు. కారేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మండల స్పెషలాఫీసర్ నవీన్‌బాబు, ఎంపీడీఓ సురేందర్, సర్వే సూపర్‌వైజర్ సుధీర్‌లు సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు.

మధిర నియోజకవర్గంలో..

బోనకల్/ చింతకాని/ ఎర్రుపాలెం/ ముదిగొండ: బోనకల్‌లో నిర్వహించిన కుటుంబ సమగ్ర సర్వేను తహసీల్దార్ పున్నం చందర్, ఎంపీఓ శాస్త్రి, ఎంపీడీఓ రమాదేవి పరిశీలించారు. అదే విధంగా చింతకాని మండలంలో చింతకాని, నర్సింహాపురం గ్రామాల్లో ఎన్యూమరేటర్లు నిర్వహిస్తున్న సర్వేను తహసీల్దార్ కూరపాటి అనంతరాజు పర్యవేక్షించారు. మొదటిరోజు నిర్వహించిన సర్వేలో మొత్తం 120 మంది ఎన్యూమరేటర్లు, 10 మంది సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. ఎర్రుపాలెం మండలకేంద్రంలోని పంచాయతీ శివారు కేశిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన సర్వేలో పంచాయతీ కార్యదర్శి ఏలేశ్వరరావు పాల్గొన్నారు. ముదిగొండలోని రాఘవాపురంలో నిర్వహిస్తున్న సర్వేను, ఓటరు నమోదు కార్యక్రమాలను ఖమ్మం ఆర్డీఓ గరిడి నరసింహారావు శనివారం పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ సునీత ఎల్జిబెత్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



ముదిగొండ: సర్వే పరిశీలిస్తున్న ఆర్డీఓ నరసింహారావు

పకడ్బందీగా సర్వే నిర్వహించాలి



మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్

మధిర: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు కోరారు. శనివారం తహసీల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, కమిషనర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి సహకరించండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా: అఖిల పక్ష నేతలు పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అఖిల పక్ష నేతలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో అసంపూర్తిగా మిగిలిన భవనాలు పూర్తి చేయడంతో పాటు రోడ్లు, డ్రెయినేజీలు తదితర అభివృద్ధి పనులకు త్వరలో నిధులు మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మున్సిపల్ చైర్మన్ జైపాల్, మార్కెట్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ రాజశేఖర్, వెంకటనర్సిరెడ్డి, సీతారాములు, మున్సిపల్ కమిషనర్ వేణు, తహసీల్దార్ శ్రీనివాస్, సీఐ నునావత్ సాగర్, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హైవే అండర్ పాస్ ఎత్తు పెంచాలి



దయానంద్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

పెనుబల్లి: సూర్యాపేట నుంచి వైజాగ్‌ల మధ్య నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే అండర్‌పాస్ ఎత్తు పెంచాలంటూ శనివారం రైతులు ఆందోళన నిర్వహించారు. పెనుబల్లి మండలంలోని కారాయిగూడెం, కోండ్రుపాడు గ్రామాల సమీపంలో వ్యవసాయ పొలాల గుండా వెళ్తున్న ఈ హైవేపై ఎత్తు తక్కువగా ఉండడంతో హైవేకు అటు వైపు, ఇటువైపు రైతుల యంత్రపరికరాలు వెళ్లడానికి వీలులేకపోవడంతో.. వారు వ్యవసాయం చేసుకోలేక పోతున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ ఘటనాస్థలానికి చేరుకుని సమస్యను తెలుసుకొని.. పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

మర్లపాడు అయ్యప్ప స్వాముల వనయాత్ర



వనయాత్ర చేస్తున్న అయ్యప్ప మాలధారులు

మధిర: మండలంలోని మర్లపాడు గ్రామానికి చెందిన నాగేశ్వరరావు, చారి గురుస్వాముల ఆధ్వర్యంలో 15మంది అయ్యప్ప స్వాములు ఎర్రుపాలెం మండలం జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం వనయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది అయ్యప్ప దీక్ష ధరించి వనయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, మార్గమధ్యలో తక్కెళ్లపాడు గ్రామంలో ఉన్న లలిత రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకుని 25 కిలోమీటర్ల వరకు వనయాత్ర చేస్తామని తెలిపారు.

'సాయిస్ఫూర్తి'లో విద్యార్థులకు అవగాహన

సత్తుపల్లిరూరల్: గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఈసీఈ మూడు, నాల్గో సంవత్సరం విద్యార్థులకు రీసెంట్ ట్రెండ్స్ ఇన్ వీఎల్ఎస్ఐ పై ప్రొఫెసర్ డాక్టర్ ఎం.సుమలతచే గెస్ట్ లెక్చరర్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఊటుకూరి శేషారత్నకుమారి, విభాగాధిపతులు పి.శేఖర్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సమావేశాన్ని జయప్రదం చేయండి

కొణిజర్ల: నేడు కొణిజర్ల మండల కేంద్రంలోని కల్యాణ మండపంలో నిర్వహించే గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 24వ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు సున్నం రామారావు, అధికార ప్రతినిధి తుడుం సురేష్ తెలిపారు. శనివారం కొణిజర్లలో వారు మాట్లాడుతూ.. మహాసభకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి అనంతారపు వెంకటాచారి, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొంటారని తెలిపారు. ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు వైద్య విధానంపై అవగాహన కల్పించనున్నారని తెలిపారు. ఈ సభకు గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు.

మధిర డిపో నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు

మధిర: కార్తీకమాసంలో పుణ్యక్షేత్రాలకు వెళ్లేందుకు మధిర డిపో నుంచి అన్నవరం, పంచారామాలు, అరుణాచలం లకు ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శంకర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నవరం, పంచారామాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, సామర్లకోట, ద్రాక్షారామం క్షేత్రాలకు నవంబర్ 10, 17, 24వ తేదీల్లో డీలక్స్ బస్సు సర్వీసులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీజీఆర్టీసీ వెబ్‌సైట్ నుంచి ముందస్తు సీట్లు రిజర్వేషన్ చేసుకోవచ్చునని తెలిపారు. శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తులకు అద్దె ప్రాతిపదికన సూపర్ లగ్జరీ బస్సులను కేటాయించనున్నట్లు తెలిపారు.

యువజన కాంగ్రెస్ నేత జన్మదిన వేడుకలు

ఎర్రుపాలెం/ఏన్కూరు: యూత్ కాంగ్రెస్ నాయకుడు వేజెండ్ల సాయికుమార్ పుట్టిన రోజు వేడుకలు ఎర్రపాలెం, ఏన్కూరులో శనివారం నిర్వహించారు. కండ్రిక గ్రామానికి చెందిన ఆయన పుట్టిన రోజు సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ చేశారు. పీసీసీ సభ్యుడు శీలం ప్రతాపరెడ్డి, నాయకులు ఇస్మాయిల్, దేవరకొండ శ్రీను, యన్నం పిచ్చిరెడ్డి, గుడేటి బాబురావు బి.బాబురావు, సందీప్, అనిల్‌కుమార్, వెంకటనర్సయ్య, నిమ్మల దుర్గ, నిమ్మల నరేందర్, నిమ్మల నాగేశ్వరరావు, చిన్నస్వామి, సునీల్, సురేష్, శాంతారావు, ఆర్.కృష్ణ, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు కారేపల్లిలో సీపీఎం మండల మహాసభ

కారేపల్లి: సింగరేణి మండల సీపీఎం 9వ మహాసభకు కారేపల్లి ఎర్రతోరణాలతో ముస్తాబైంది. ఆదివారం కారేపల్లి వైఎస్‌గార్డెన్‌లో జరిగే సీపీఎం సింగరేణి మండల మహాసభ సందర్భంగా.. సీపీఎం కార్యకర్తలు కారేపల్లి మెయిన్‌రోడ్డు, సీపీఎం మండల పార్టీ కార్యాలయాలను ఎర్రతోరణాలతో అలంకరించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ మహాసభలో నిర్మాణాత్మక చర్చలు ఉంటాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాపోరాటాలకు దిశానిర్దేశం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి నరేందర్, నాయకులు రామారావు, మంగయ్య, ఏకాంబరం, సీతారాములు, దేవప్రకాశ్, మల్లయ్య, బన్సిలాల్ పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | మధిర వీరబాబు - 98498 64638
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

రవికుమార్ - 99499 27792
ఎన్. జయరాజు - 96528 68642